# బైపీసీతో ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సులు

## ఫార్మసీకి ఉజ్వల భవిష్యత్

Inter BiPC → B.Pharmacy → M.Pharmacy → Phd

Inter BiPC —6 years→ Doctor in Pharmacy

**ఇ**టీవల ఫార్మా రంగం గణనీయంగా విస్తరించింది. ఫార్మసీ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. రెడ్డీస్ ల్యాబ్స్, నాట్కో, అరబిందో, దివీస్ ల్యాబ్స్, రాన్‌బాక్సీ మొదలైన ఫార్మా కంపెనీలు నిపుణులైనవారికి లక్షల్లో వేతనాలు చెల్లిస్తున్నాయి. అమెరికాలో కూడా ఫార్మా రంగంలో నిపుణుల ఆదాయ వనరులు డాక్టర్స్ వేతనాలతో దీటుగా ఉన్నాయి.

### బీ ఫార్మసీ:

**కోర్సు కాలవ్యవధి:** నాలుగేళ్లు
రాష్ట్రంలో సుమారు 258 ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. మొత్తం సుమారు 15,395 సీట్లు ఉన్నాయి. ఎంపీసీ/ బైపీసీ విదార్థులు ఈ కోర్సుల్లో చేరొచ్చు. ఎంసెట్ ర్యాంక్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

### డాక్టర్ ఇన్ ఫార్మసీ (Pharma-D):

**వ్యవధి:** ఆరేళ్లు. **అర్హత:** ఎంపీసీ/బైపీసీ. **సీట్లు:** సుమారు 450. ప్రతి కళాశాలకు అనుబంధంగా 300 పడకల హాస్పిటల్స్ ఉండాలి. 20 శాతం మేనేజ్‌మెంట్ కోటా పోగా మిగిలిన వాటిలో 50 శాతం బైపీసీ, 50 శాతం ఎంపీసీ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. మొదటి మూడేళ్లు కాలేజీలో విద్యా బోధన. నాలుగో సంవత్సరంలో హాస్పిటల్ విజిట్స్. ఐదో సంవత్సరంలో ఉదయం సెషన్ హాస్పిటల్‌లో రోగుల పరిశీలన, సాయంత్రం కళాశాలలో పాఠ్యాంశాల బోధన. ఆరో సంవత్సరంలో హాస్పిటల్‌లో సేవలు. ఈ కోర్సునభ్యసించిన వారు గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలందించడానికి బాగా ఉపయోగపడతారు.

### ఎంఫార్మసీ:

**కోర్సు వ్యవధి:** రెండేళ్లు. **ముఖ్యమైన కోర్సులు:** ఫార్మసూటిక్స్, ఫార్మకోగ్నసీ, ఫార్మకాలజీ, ఫార్మాసూటికల్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్. ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ. ఫార్మాసూటికల్ అనాలసిస్, ఫార్మాసూటికల్ బయోటెక్ క్వాలిటీ అస్యూరెన్స్ ఫార్మసీ ప్రాక్టీస్. అమెరికా, జర్మనీ దేశాల్లో ఎం-ఫార్మసీ చేసినవారికి

మంచి డిమాండ్ ఉంది. నైపుణ్యత, అనుభవాన్ని బట్టి లక్షల్లో వేతనాలు అందుకోవచ్చు.

## డీఫార్మసీ:

ఇది రెండేళ్ల కోర్సు. ఇంటర్మీడియెట్ మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. 50 శాతం మేనేజ్‌మెంట్ కోటా, 50 శాతం ప్రభుత్వపరంగా సీట్లు భర్తీ చేస్తారు. ఫార్మసిస్టులుగా మెడికల్ షాపుల నిర్వహణ, హాస్పిటల్‌లో ఫార్మసిస్టుల ఉద్యోగాలు లభిస్తాయి. అనుభవాన్ని బట్టి నెలకు రూ. 15000 వరకు వేతనాలు పొందొచ్చు.

## ఫార్మా రంగంలో ఉద్యోగాలు కల్పించే కొన్ని ముఖ్య కంపెనీలు:

డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, దివీస్ లాబొ రేటరీస్, న్యూలాండ్ లాబొరేటరీస్, బయోలాజికల్-ఇ లిమిటెడ్, నాట్కో, సిప్రాలాబ్స్, విమ్టాలాబ్స్, మ్యాట్రిక్స్, అరబిందో ఫార్మా... మ్యాట్రిక్స్, అమ్రానో లైఫ్‌సైన్సెస్, హెటిరో డ్రగ్స్, రాన్‌బాక్సీ మొదలైనవి.

## వెటర్నరీ సైన్సెస్, యానిమల్ హస్బెండరీ

IPE BiPC —5 years→ BVSC —2 years→ MVSC → Phd

IPE BiPC —3 years→ Dairy tech —2 years→ MSc Dairy tech → Phd

రాష్ట్రంలో బీవీఎస్సీ, బీఎస్సీ డెయిరీ టెక్నాలజీ, బీఎఫ్ఎస్, బీఎస్సీ న్యూట్రిషన్ కోర్సులను శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి అనుబంధ కళాశాలల్లో నిర్వహిస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వపరమైనవే. ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా సీట్లు భర్తీ చేస్తారు. బీవీఎస్సీ ఐదేళ్ల కోర్సు. సుమారు 200 సీట్లున్నాయి. కోర్సు పూర్తి చేసిన వారు గెజిటెడ్ ఆఫీసర్ హోదాలో వెటర్నరీ డాక్టర్ ఉద్యోగం పొందొచ్చు. రూ. 19,000–39,100 వరకు వేతనం లభిస్తుంది. ఎంవీఎస్సీ ఇన్ లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్, వెటర్నరీ ఫిజియాలజీ ముఖ్యమైన పీజీ కోర్సులు.

## బీఎస్సీ-డెయిరీ టెక్నాలజీ:

రాష్ట్రంలో కామారెడ్డిలోని ప్రభుత్వ కళాశాలలో 50 సీట్లున్నాయి. హర్యానాలోని కర్నల్‌లో నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా ఇందులో అడ్మిషన్స్ జరుగుతాయి. బీఎస్సీ, ఎమ్మెస్సీ డెయిరీ టెక్నాలజీ చేసినవారు అనుభవం, నైపుణ్యాన్ని బట్టి నెలకు 20 వేల నుంచి రూ.లక్ష

వరకు సంపాదించొచ్చు.

### బీఎస్సీ న్యూట్రిషన్:

బీఎస్సీ న్యూట్రిషన్ చదివి ఎమ్మెస్సీ న్యూట్రిషన్ పూర్తిచేసి డైటీషియన్స్‌గా కార్పొరేట్ హాస్పిటల్స్, హోట ల్స్‌లో ఉద్యోగాలు పొందొచ్చు. వీటిలో రూ.10,000 నుంచి రూ. 50,000 వరకు వేతనం లభిస్తున్నాయి.

### బీఎస్సీ ఫిషరీసైన్స్:

పిసికల్చర్‌లో ఉపాధికి కొరత లేదు. ఆర్థిక వనరులు గలవారు పిసికల్చర్ ద్వారా స్వల్ప కాలంలో ఎక్కువగా సంపాదించడానికి అవకాశ ముంది.

### ఎంఎస్సీ ఫిషరీ సైన్స్:

ఈ కోర్సు చేసినవారు ఫిషరీ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వోద్యోగాలు, యూనివర్సిటీల్లో అసోసియేట్ ప్రొఫె సర్స్ ఉద్యోగాలు పొందొచ్చు. వీటిలో నెలకు 25 నుంచి రూ. 50 వేల వరకు చెల్లిస్తున్నారు.

### బీఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్,
### బీటెక్ ఫుడ్ సైన్స్, బీఎస్సీ- హోంసైన్స్:

ఈ కోర్సులన్నింటికీ కలిపి మన రాష్ట్రంలో దాదాపు 710 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటన్నింటిని ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా ఆచార్య ఎన్‌జీ రంగా యూనివర్సిటీ భర్తీ చేస్తుంది. ఇవి నాలుగేళ్ల కోర్సు లు. అగ్రికల్చర్‌లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ పూర్తిచేస్తే వ్యవసాయ కళాశాలల్లో లెక్చరర్లు, రీడర్లు, ప్రొఫెసర్లుగా అవకాశం ఉంటుంది. నెలకు ₹50వేల నుంచి లక్ష వరకు వేతనాలు అందుకోవచ్చు. నైపుణ్యా న్ని బట్టి ప్రైవేట్ విత్తనాభివృద్ధి సంస్థల్లో, కార్పొరేట్ సంస్థల్లో, బ్యాంకుల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. ప్రభుత్వప రంగా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, అసిస్టెంట్ డైరెక్టర్స్, డిప్యూటీ డైరెక్టర్స్, జాయింట్ డైరెక్టర్స్, డైరె క్టర్ పోస్టులు అనుభవాన్ని బట్టి లభిస్తాయి.

- హార్టీకల్చర్, లాండ్ స్కేపింగ్‌లో స్వయంకృషితో అభివృద్ధి చెందిన అనేక మంది ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారు.

- బీఎస్సీ/ఎమ్మెస్సీ అగ్రికల్చర్ కోర్సులనభ్య సించిన వారు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి వ్యవసాయోత్పత్తులను అనూహ్యంగా పెంచుతూ ఎంతో మందికి స్ఫూర్తిదాతలవుతున్నారు.

### బీ ఫార్మసీ సీట్ల వివరాలు!

*దేశంలో ఫార్మసీ కళాశాలల సంఖ్య సుమారు 950. సీట్ల సంఖ్య 56,000.*
*మన రాష్ట్రంలో ప్రైవేటు ఫార్మసీ కళాశాలల సంఖ్య సుమారు 258. సీట్ల సంఖ్య 15,395.*

| విశ్వవిద్యాలయం | ప్రైవేటు ఫార్మసీ కళాశాలలు | సీట్ల సంఖ్య |
|---|---|---|
| ఉస్మానియా యూనివర్సిటీ | 149 | 8,910 |
| ఆంధ్ర యూనివర్సిటీ | 76 | 4,540 |
| ఎస్వీ యూనివర్సిటీ | 33 | 1,945 |
| మొత్తం | 258 | 15,395 |

**యూనివర్సిటీ కళాశాలల్లో...**

| | |
|---|---|
| ఆంధ్ర యూనివర్సిటీ(ప్రభుత్వ) | 40 |
| కాకతీయ యూనివర్సిటీ(ప్రభుత్వ) | 50 |
| పద్మావతి మహిళ యూనివర్సిటీ(ప్రభుత్వ) | 60 |
| మొత్తం | 150 |

# భవిష్యత్తుకు భరోసా.. ఈ కోర్సులు!!

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్

### డైరెక్ట్ పీహెచ్‌డీ:

పరిశోధన పట్ల ఆసక్తి, అభిరుచి కలిగిన అభ్యర్థులకు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) పీజీ డిగ్రీతోపాటు నేరుగా పీహెచ్‌డీలో ప్రవేశానికి అవకాశాన్ని కల్పిస్తోంది. సైన్స్‌లో కీలకమైన బయలాజికల్, కెమికల్, ఫిజికల్, మ్యాథమెటికల్ విభాగాల్లో పీహెచ్‌డీకి దారితీసే డైరెక్ట్ పీహెచ్‌డీ కోర్సు బీఎస్సీ పూర్తి చేసిన అభ్యర్థులకు అనువుగా ఉంటుంది. డిగ్రీ తర్వాత రెండేళ్ల పీజీ చేసి తర్వాత పీహెచ్‌డీలో ప్రవేశించే వారితో పోలిస్తే డైరెక్ట్ పీహెచ్‌డీ కోర్సు చేసేవారికి సరాసరిన ఒక సంవత్సరం కలిసి వస్తుంది. కోర్సు కాల పరిమితి నాలుగేళ్లు.

### సీట్ల సంఖ్య:

ఏటా 42 మందిని ఎంపిక చేస్తారు. (బయలాజికల్ సైన్సెస్ నుంచి 12, కెమికల్ సైన్సెస్ నుంచి 12, ఫిజికల్ సైన్సెస్ నుంచి10, మేథమెటికల్ సైన్సెస్ నుంచి 8 మంది) ఈ సంఖ్య మారే అవకాశం ఉంటుంది.

**ఫీజు:** ఏడాదికి రూ.13,300, హాస్టల్ సౌకర్యం ఉంది.

**ఫెలోషిప్:** నెలకు రూ.10,000. ఇది రూ.18,000కు చేరే అవకాశం ఉంది.

### ప్రవేశం:

బీఎస్సీ ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులై ఉండి సైన్స్ సబ్జెక్ట్‌లో ఇంటర్నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో పాల్గొని ఉండాలి లేదా చైల్డ్ సైంటిస్ట్‌లకు ఉద్దేశించిన కిశోర్ వైజ్ఞానిక్ పురస్కార్ గ్రహీత అయి ఉండాలి లేదా ఐఐఎస్సీ నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్‌లో పాస్ కావాలి.

**పరీక్ష తేదీ:** ఏటా ఏప్రిల్ చివరి ఆదివారం ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి దరఖాస్తులు ఇస్తారు.

## నాలుగేళ్ల బీఎస్ కోర్సు!

2011 విద్యా సంవత్సరం నుంచి 10+2 పూర్తి చేసిన విద్యార్థులకు నాలుగేళ్ల బీఎస్ కోర్సును ప్రవేశపెట్ట డానికి ఐఐఎస్సీ సన్నాహాలు చేస్తోంది. కోర్సు పట్ల ఆసక్తి కలిగి మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే – డిప్యూటీ రిజిస్ట్రార్ (అకడెమిక్), అడ్మిషన్స్ యూనిట్, ఐఐఎస్సీ, బెంగళూరుకు కింది అడ్రస్‌కు మెయిల్ చేయాలి.

**ఈ మెయిల్:**

dr@academic.admin.iisc.ernet.in

**వెబ్‌సైట్:** www.iisc.ernet.in

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్

## ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)

## బీఎస్–ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ

దేశంలోని ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ రీసెర్చ్ సంస్థలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు బీఎస్–ఎంఎస్ ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ కోర్సును అందిస్తున్నాయి. సైన్స్ బోధన,పరిశోధనల్లో అత్యు త్తమ ప్రమాణాలు సాధించే లక్ష్యంతో కేంద్ర మావన వనరుల శాఖ ఐఐఎస్ఈఆర్‌లను ఏర్పాటు చేసింది. ఈ ఐదు పుణె, భోపాల్, కోల్‌కతా, మొహాలి, తిరువనంతపురాల్లో ఉన్నాయి. ఏటా ప్రతి ఇన్‌స్టిట్యూట్‌లో 100 మంది చొప్పున మొత్తం 500 మందికి అడ్మిషన్ ఇస్తారు. ఈ కోర్సేకాక సెన్స్‌లో మాస్టర్ డిగ్రీ కోర్సులను కూడా సంస్థ ఆఫర్ చేస్తోంది.

**కోర్సులు:**

బీఎస్–ఎంఎస్ డ్యూయల్ డిగ్రీలో బయాలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్‌ను మేజర్లుగా ఎంపిక చేసుకోవచ్చు. ఐఐఎస్ఈఆర్–కోల్‌కతా ఈ సబ్జెక్టులతో పాటు ఎర్త్ సైన్సెస్‌ను కూడా ఆఫర్ చేస్తోంది. బోధన విధానం మిగతా సంప్రదాయ విద్యాసంస్థలకు భిన్నంగా ఉంటుంది. ఏడాది చివర ఒకే పరీక్ష ద్వారా కాకుండా నిరంతర మూల్యాంకనం ద్వారా విద్యార్థి ప్రతిభా స్థాయిని గుర్తిస్తారు.

## ప్రవేశం:

స్టేట్, సెంట్రల్ బోర్డుల నుంచి 12వ తరగతి తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన వారికి ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహిస్తుంది. కిశోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన (కెవీపీవై)స్కాలర్‌షిప్ పొందినవారు, ఐఐటీ–జేఈఈ ర్యాంకర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

స్టేట్, సెంట్రల్ బోర్డు అభ్యర్థులకు ఈ ఏడాది జూన్ 15 నుంచి జూలై 8 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు లభిస్తాయి. అలాగే ఐఐటీ–జేఈఈ అభ్యర్థులకు జూన్ 9 నుంచి జూన్ 23 వరకు లభిస్తాయి. కేవీపీవై దరఖాస్తుల కోసం www.iiser-admissions.in/applykvpy.php చూడండి.

SAKSHI